కాలేజీ నుంచొచ్చి గదిలోకి కాలుపెడుతూన్న కిరణ్మయి గదిలోని వాతావరణాన్ని చూసి క్షణం సేపు మూగబోయింది నోటిమాటరాక. ఎప్పుడూ ఏవోకబుర్లు చెబుతూ ఇంట్లో వాళ్లతోనో ఇరుగు పొరుగుతోనే కాలక్షేపం చేసే బామ్మ. ఆ కబుర్లలో కూడా మధ్యమధ్యన ఎన్నో జోక్స్ చెబుతూ నవ్వుతూ నవ్వించే బామ్మ ఇలా పమిట కొంగు ముఖానికి కప్పకుని రోదిస్తున్న బామ్మని ఎప్పడూ చూడలేదు కిర్మణయి. తనకి బుద్ధి తెలిసినప్పటి నుంచీ కూడా! అందరూ ఆమెని ఓదార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు. కిర్మణయి తల్లికేసి చూసింది. ఆమె ఏడుస్తోంది. ఏం జరిగిందో తెలుసుకోవాలని తల్లి దగ్గరి కెళ్ల "ఎందుకమ్మ అందరూ ఏడుస్తున్నారు? ఏం జరిగింది?' ' అడికింది కిర్మణయి.

"సంగీత చనిపోయిందమ్మ! ఇప్పడే టెలిగ్రాం ఒచ్చింది" కళ్ళు తుడుచుకుంటూ చెప్పింది నిర్మల.

కిర్మణయికి కళ్లు తిరిగి నట్టనిపించింది.

"మన సంగీత చనిపోయిందా? ఎలా? టెలిగ్రాం సరిగ్గా చూశారా? ఎవరిచ్చారూ?" ఇత్యాది ప్రశ్నల వర్షం కురిపించింది కిర్మణయి" ఆశ్చర్యంగా ఆ విషయం అబద్ధమయినట్టు, నేను నమ్మలేకపోతు న్నట్టూ! అవునమ్మా... మన సంగీతే! ఎలకల మందు తాగిందిట! బాబాయే గుంటూరు నుంచి టెలిగ్రాం ఇచ్చాడు" అంది నిర్మల. సాధ్యమైనంత తాపీగా, కిర్మణయిని కంగారు పెట్టకుండా వుంఢ దానికి ప్రయత్నిస్తూ "ఏమీటీ?... మన సంగీత... ఎలుకలు మందు తాగిందా? నమ్మలేక పోతున్నా నమ్మా... వెంచాడు దగ్గుమందు తాగమంటే, గంట సేపు చేసేది, వాసన... చేదూ... అని ముక్కు చెవులూ మూసుకుంటూ! అటువంటి.. సంగీత... ఇలా చేసిందంటే నమ్మలేక పోతు న్నాను" కన్నీరు చెంపల మీదుగా కారుతుంటే, తుడుచుకుంటూ అంది కిర్మణయి.

ఆ మాటలు విన్న బామ్మా, "అవునే తల్లీ!అదే నాకూ అంతుపట్టడం లేదు. ఎప్పడైనా జలుబు చేస్తే, మిరియాల కషాయం కాచిస్తానంటే "బాబోయ్ ఘాటు" అంటూ పరుగెత్తేది, ఇంత పని ఎలా చేసిందో అర్థం కావడం లేదు" ఈసారి బామ్మ బోరుమని ఏడ్చేసింది.

"ఊరుకో బామ్మా" అంటూ ఓదార్చబోయిన కిర్మణయిని పసి పిల్లలా చుట్టేసింది విశాలాక్ష్మి.

ఆ దృశ్యం చూసి అక్కడున్న వాళ్లంతా కంట తడి పెట్టుకున్నారు.

"ఊరుకోండత్తయ్యా... కొంచెం మంచినీళ్ళు తాగండి" అంటు గ్లాసును నోటి కందించింది నిర్మల.

ఒక్క గుక్క తాగి గ్లాసుని పక్కకి నెట్టేసింది విశాలాక్ష్మి మళ్లీ బిగ్గరగా ఏడుస్తూ!

ఈలోగా రాజాచంద్ర ఒచ్చేడు గుంటూరు ప్రయా ణానికి టిక్కెట్లు కొనేసి.

నిర్మలని పిలిచి వెంటనే సామాన్లు సర్దేయమ న్నాడు రాత్రి నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌కి!

రాజాచంద్రరాగానే ఇరుగుపొరుగులు మెల్లమె ల్లగా వెళ్ళిపోయారు. నిర్మల అందరి బట్టలు సూట్‌కేసులో సర్దడం మొదలెట్టింది.

* * * *

విశాలాక్షికి రాజాచంద్ర, రామ్‌చంద్ర ఇద్దరు కొడుకులూ. శ్యామలారాణి కూతురు! రాజాకి, కిరణ్మయి, నవీన్ ఇద్దరు పిల్లలు. రామ్‌కి సంగీత, సుమన్ ఇద్దరు పిల్లలు. శ్యామలారాణికి ఒక్కడే కొడుకు హరీష్! రాజాకీ రామ్‌కీ మధ్య రెండేళ్లే వ్యత్యాసం కావడం వల్ల చదువులూ ఉద్యోగాలే కాదు, పెళ్ళిళ్లూ పిల్లలూ కూడా అలాగే పుట్టారు. సంగీత, కిర్మణయి కంటే ఒక సంవత్సరం చిన్న! రామచంద్రకి సంవత్సరం క్రితమే హైదరాబాద్ సర్వే డిపార్టుమెంటు నుంచి గుంటూరుకి ట్రాన్స్ ఫర్ అయింది. రాజాచంద్ర ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసరుగా హైదరాబాదులోనే వున్నాడు. స్కూల్ చదువు ఇద్దరిది హైదరాబాద్‌లోని కస్తూరిబా గరల్స్ హైస్కూల్లోనే జరిగింది. ఇద్దరూ సైన్స్ స్టూడెంట్సే. ఇద్దరికి చదువులో కూడా ఒక్క తరగతే తేడా! కలిసి స్కూలుకి వెళ్లడం కలిసి ఇంటికి రావడం, ఎక్కడి కెళ్లినా ఇద్దరూ కలిసి వెళ్లడం, అందరికీ వాళ్లిద్దరినీ చూస్తే ముచ్చటగా వుండేది. అన్నదమ్ము లిద్దరూ కలిసే వుండడం వల్ల కూడా, ఇంట్లోనూ స్కూలు కబుర్లూ, స్నేహితుల కబుర్లూ ఎక్కువగా వుండేవి. విశాలక్ష్మికి వీరిద్దరూ రెండు కళ్లూ, రెండు కాళ్లూ, రెండు చేతులునూ. 'బామ్మా... బామ్మా'... అంటూ అప్పడిప్పడు చిన్న పిల్లలా మారాం చేసేవారు. ఆవిడని ఆట పట్టించేవాళ్లు. పసి పాపల్లా ఒళ్లోపడుకుని ఆమె చెప్పే కథలు వింటూండే వారు! గ్యాస్ అంటూ వుంటే ఇద్దరి



# నాన్నా... నన్ను బతికించు

—శారదా అశోకవర్ధన్

మధ్యనా, ఈ సంవత్సరం మాత్రమే. అందుకే ఈవార్త కిర్మణయిపైన పిడుగు పడినట్టయింది.

సంగీత పేరుకు తగ్గట్టు చక్కగా పాడేది. కిర్మణయి వీణ వాయిస్తుంది. ఇద్దరూ కలిసి అలా గంటల తరబడి విశాలాక్ష్మిని, ఇంటిల్లిపాదినీ ఆనంద పరిచేవారు. స్కూలు ఫంక్షన్లల్లో కూడా వీళ్ల జంట అలాగే పాల్గొనేది. సంగీత హైదరాబాద్ బదిలి వెళుతుంటే విశాలాక్ష్మి, రాజాచంద్ర ఒద్దన్నారు. తనని ఇక్కడే వెళ్లమన్నారు. కానీ రామచంద్ర ఒప్పుకోలేదు. దాన్ని చూడకుండా వుండలేనన్నాడు. అది తల్చుకుని అందరూ మళ్లీ వెక్కివెక్కి ఏడవడం మొదలెట్టారు. ఇప్పుడెలా వుంటావురా పిచ్చినాన్నా" అంటూ విశాలాక్ష్మి ఏడుస్తుంటే మిగతా వాళ్లకి కడుపు తరుక్కుపోతోంది.

సంగీతని ఇక్కడే వుంచి సంగీతంలో బి.ఎ. ఎం.ఎ. చేయించి మ్యూజిక్ కాలేజీలో చేర్పించమని విశాలాక్షి చెప్పేది. మొదలు డిగ్రీ అయిపోనీయమ్మా. అప్పుడు మ్యూజిక్ డిగ్రీలకి కట్టించొచ్చు. ఈలోగా అక్కడ ఎవరిదగ్గరైనా మంచి గురువు దగ్గర సంగీతం నేర్పించి, ప్రైవేట్‌గా కూడా, పరీక్షలు కట్టించొచ్చు" అన్నాడు రామచంద్ర.

గుంటూరు వెళ్లాక అక్కడి స్నేహితులూ, వాళ్ల సలహాలతో మెడిసన్ చెయ్యాలని వాళ్లందరి ప్రోత్సాహంతో పాటు కోచింగ్ సెంటర్‌లో చేరింది. ఎంతకష్టపడ్డా ఆ చదువు కొంచెం కూడా బుర్రకెక్కేది కాదు సంగీతకి. మానేద్దామంటే స్నేహితులు, చాతకాని తనం అని హేళన చేస్తారేమోనన్న భయం. తనలో తనేకుమిలి పోయేది. కూతురి ఆందోళనకి కారణం తెలియని రామచంద్రా, ప్రభావతీ దిగులు పడిఎన్నోసార్లు 'ఎందుకమ్మా అలా వున్నావ్? నీకా సబ్జెక్ట్సు కష్టంగా వున్నాయా? ఒదిలేసెయ్. లేదా హాయిగా హైదరాబాద్ కెళ్లి అక్కడ నీ ఇష్టం ఒచ్చిన కోర్సులో చేరు" అని చెప్పేవారు. "అలాగే చేస్తాను" అనేది ముక్తసరిగా కానీ స్నేహితులముందు తను చాతకానిది అనిపించుకోవడానికి మనసు ఒప్పకోక, తనలో తనే మధన పడిపోయేది. తనలో తనకే సంఘర్షణ! స్నేహితుల ముందు ఓడిపోతున్నానన్న న్యూనతాభావం. ఒక రకమైన డిప్రెషన్‌లో పడి, ఇంట్లో ఎవరూ లేని సమయంలో బతకడం ఇష్టం లేనంత అయిష్టాన్ని పెంచుకుని, ఎలుకల మందు తాగేసింది! కూరల కోసం బజారుకెళ్ళిన ప్రభావతి తిరిగొచ్చేసరికి నోట్లోంచి నురగలు కక్కుతోంది సంగీత. పక్కనున్న మందూ, గ్లాసూ చూసి పరిస్థితి గ్రహించి, వెంటనే ఆసుపత్రికి తీసికెళ్లి జాయిన్ చేసి భర్తకి ఫోన్ చేసింది. స్టమక్ వాష్ చేశారు. మందులిచ్చారు. అప్పటికే స్పృహ కోల్పోయింది. సంగీత! రామచంద్ర ప్రభావతీ కంటికీ మింటికీ ఏకధారగా ఏడవడం మొదలెట్టారు. వీలున్నదేముళ్లందరికీ మొక్కుకున్నారు. సంగీతకి తెలివొచ్చింది. "అమ్మా... నాన్నా..." అంటూ పిలిచింది. పరుగెత్తుకెళ్లారు మంచం దగ్గరికి రామూ, ప్రభా "నన్ను క్షమించమ్మా... తప్పు చేసేశాను. నాన్నా... ఆవేశంలో అప్పుడు నాకు చావాలనిపించింది. నాన్నా! హైదరాబాద్ వెళ్లి బామ్మ చెప్పినట్టు మ్యూజిక్ బి.ఏ. చేస్తాను. నన్ను ఎలాగైనా బతికించు నాన్నా... నాన్నా... ప్లీజ్... నాన్నా" అంతే! కోయిల గొంతు నులిమేసినట్టు, పలికే చిలకని చీల్చేసినట్టు, నిశ్శబ్దం! చలనం లేని శరీరం... ఘొల్లుమన్నారు. రామచంద్రా ప్రభావతీ! భూమి దద్దరిల్లినట్టయింది. ఆకాశంలోంచి పిడుగు పడ్డట్టయింది.. "అమ్మా... తల్లీ... మాట్లాడమ్మా.. అమ్మా... సంగీతా... ఏమై పోయాయమ్మా నీ పాటలు? ఎందుకిలా చేశావమ్మా? నిండు నూరేళ్ల పాటలాంటి నీ బతుకుని, పల్లవిలోనే ఆపేసుకున్నావెందుకమ్మా..." నెత్తీనోరు కొట్టుకుంది. ప్రభావతి. తలబాదుకున్నాడు రామచంద్ర. ఇవేవీ కనిపించని, వినిపించని దూరతీరాలకు వెళ్లిపోయింది, సంగీత.

"పద్దెనిమిదేళ్లు... కాదు కాదు పదహారు వెళ్లి పదిహేడొస్తాయి ఎల్లుండికి... నా చిట్టితల్లి పెళ్లి వాళ్ల బామ్మ కళ్ల ముందే చిన్నప్పుడే చెయ్యాలనుకున్నాను. ఏమండీ! ఎందుకిలా చేసిందది? నేనేం పాపం చేశాను" గుండె బద్దలయ్యేలా ఏడ్చింది ప్రభావతి. డాక్టరు కాంపోజ్ ఇంజక్షనిచ్చి పడుకోబెట్టారామెను.

క్షణంలో దావానంలా వ్యాపించిదీ వార్త. కాలేజీవాళ్లు, ఆఫీసు వాళ్లు. ఇరుగు పొరుగులతో నిండి పోయింది. ఆ ఇల్లు! కాదు ఆవాడ!

ఇల్లు చేరుకున్న రాజాచంద్ర, నిర్మల, విశాలాక్ష్మి, కిర్మణయిలు ఏడుపు తప్ప మాటరాని వాళ్లలా అయిపోయారు చాలాసేపు. "సంగీతా"... అంటూ అరుస్తున్న కిర్మణయిని చూస్తుంటే, ఆ పిలుపుకి తిరిగి ఒస్తుందేమో సంగీత అనిపించేలా, ఆమె ఆక్రందన, గుండె గుండెకీ ములుకులా గుచ్చుకుంది. ఆ పిలుపు, ఆ ఏడుపూ అంతా అరణ్య రోదనే! చూస్తూ చూస్తూ, అంతా క్షణాల్లో జరిగిపోయింది. సంగీత శరీరం కూడా మట్టిలో కలిసిపోయింది.

"బామ్మవాళ్లో పడుకుని, కోయిల లా పాడే నీ గొంతు ఇంక బామ్మ వినలేదే" అంటూ బామ్మ ఏడుపు!

"నన్ను క్షమించమ్మా... ఆవేశంలో ఆలోచించ లేక, అర్థం లేని ఊహలతో నా బతుకుకి నేనే చిచ్చు పెట్టుకున్నాను' ' పదే, పదే ఆ మాటలే గుర్తుకు తెచ్చుకుంటూ రోదించే తల్లి.

"నాకు బతకాలని వుంది నాన్నా! ప్లీజ్! నన్ను బతికించవూ? మరోసారి ఇలాంటి తప్పు చెయ్యను, ప్రామిస్!" చెవులో రింగుమంటున్న ఈ మాటలతో కుంగి పోతున్నా తండ్రి!


కిర్మణయి ఆలోచిస్తోంది! "తన ఈడూదే సంగీత! అయినా స్నేహితులు హేళన చేస్తారనో, తన అసమర్థత వల్ల కించపరుస్తారనో అనుకుని, బతుకుని ధ్వంసం చేసుకోవడం, ఎంత అవివేకమో" తన స్నేహితురాళ్లకి ఉత్తరాలు రాస్తోంది. ఇంజనీరింగ్‌లో సీటు రాలేదనీ, మెడిసన్ సీటు రాలేదనీ, లేదా అనుకున్నది జరగలేదనీ, ఆత్మహత్యలు చేసుకున్న వాళ్ల సంగతి మనం చాలా సార్లు


విదేశాల్లో ప్రచార విధానం
మనదేశంలోకి వచ్చింది

# మహిళల ఆత్మరక్షణకు అనువైన సాధనాలు!

ఇది కల కాదు. ముమ్మాటికీ నిజం. మనిషి నుండి మనిషికి నోటిద్వారా చెప్పే నెట్‌వర్క్ మార్కెటింగ్ విధానం ఇప్పటికే అమెరికా, కెనడా,జర్మనీ, జపాన్, తైవాన్, మొదలైన దేశాలలో ఎన్నో ఏళ్ళుగా ప్రచారంలో ఉంది. ప్రస్తుతం మన దేశానికి వచ్చింది. క్వాంటమ్ అనే కంపెనీ ప్రధానంగా నాలుగు రకాల ప్రొడక్ట్సను మార్కెటింగ్ చేస్తోంది.

ముఖ్యంగా మహిళలు యువతులు వంటరిగా ప్రయాణించే సమయంలో తమను తాము కాపాడుకోడానికి, అలాగే పురుషులకు పర్సనల్ సెక్యూరిటీ ని కల్పించేందుకు పెద్ద శబ్దం చేసి భయపట్టే అలార్మమ్స్ స్కూటర్లు, మోటర్ సైకిళ్ళు, కార్లు, దొంగల పాలవకండా వెహికల్ సెక్యూరిటీ అలార్మమ్స్, ఇంటిని దొంగలబారి నుండి కావాడందుకు 'హోంమ్ సెక్యూరిటీ అలారమ్స్' సూట్‌కేసులు,వస్తువులను కాపాడే ప్రాపర్టీ సెక్యూరిటీ అలార్మమ్స్ వీటిలో ప్రధానం.




అలాగె హెల్త్‌కేర్ విభాగంలో సమతులాహారం తీసుకోక పోవడం వల్ల ఏర్పడ్డ గ్యాప్‌ని విటమిన్ల ద్వారా ప్యూరిట్ ఫుడ్ సప్లిమెంట్‌స్. వీటిని కేప్స్యూల్ రూపంలో ప్రకృతి నుండి లభించిన ఆకులు, పళ్ళు ,కాయల ద్వారా ఆయుర్వేద ఫార్ములా ప్రకారం తయారు చేసివవి. ఎవరికీ ఎటువంటి సైడ్ఎఫెక్ట్స్ రాకుండా వీటిని తయారు చేసారు. ఆటోమొబైల్ ప్రొడక్ట్స్ పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ లభిస్తున్నాయి.

– కె.నాగేశ్వర్

విన్నామే. కానీ, ఆ తరువాత వాళ్ల తల్లిదండ్రులు, బంధువులూ ఎంత బాధపడతారో, ఎంత నరకాన్ని అనుభవిస్తారో, ప్రత్యక్షంగా మా సంగీత వల్ల తెలుసుకున్నాను. జీవితంలో అధైర్యం వుండకూడదు! న్యూనతాభావం రాకూడదు! చచ్చిపోదామన్న ఆలోచన ఎట్టి పరిస్థితుల్లోనూ రానీయకూడదు. బతకడం ఒకవరం!" అంటూ కిర్మణాయి తన స్నేహితులందరికి ఉత్తరాలు రాసింది. అలా ఎందరికి ఎన్ని రాసిందో?" వీలైనంత మందికి తను ఈ మాటలు చెప్పాలి. ఏ పిల్లా ఇలా ఆత్మహత్యకు తల పడకుండా చూడాలి" ఇదే కిర్మణాయి బుర్రలోని ఆలోచనలు! కాలం సాగిపోతూనే వుంది!

ఎవ్వరికోసం ఆగదు!

విశాలాక్ష్మి కిర్మణాయి రోజూ రాస్తూన్న ఉత్తరాలన్నీ చదివీ, ఉత్తరాలన్నీ చూసీ, ఆమె మనస్సును కూడా చదివింది. వికసించిన పువ్వు వాడిపోతున్నట్టు ఆ పిల్ల మనసు కుంగి పోతున్నట్టు గ్రహించింది. కిర్మణాయిని పిలిచి అలా వాకింగ్‌కి వెళదాం రమ్మని, ఏవేవో కబుర్లు చెబుతూ బయలుదేరింది. 'మనస్సునే' చదువులో 'డెబ్బై ఏళ్లనే' డిగ్రీని పొందిన విశాలాక్ష్మి! ప్రతి రోజూ ప్రతీక్షణం కిర్మణాయిని కనిపెడుతూనే వుంది. కంటికి రెప్పలా! పోయిన సంగీత తిరిగి రాదు. కిర్మణాయినీ, కిర్మణాయి వంటి అమాయకత్వపు అమ్మాయిలను కాపాడాలి! అదే ఆమె జీవన ధ్యేయం! కనిపించిన ప్రతీ అమ్మాయికీ పరీక్షలంటే భయపడ వద్దనే, జీవితాన్ని మనకనుగుణంగా మార్చుకోవాలి గానీ, తప్పించుకుని జీవితానికి దూరంగా పారిపోకూడదు' అని చెబుతూ వుంటుంది.!

ఇప్పుడు అందరిలోనూ సంగీత కనిపిస్తుంది విశాలాక్ష్మికి! అందరి కంఠం సంగీతలాగే ఖంగున మ్రోగినట్టనిపిస్తుంది ఆమెకి!

కోకిల ఎక్కడుంటుందో ఆకుల మాటున ఎవరికీ కనిపించదు. కానీ కోకిల పాట అందరికీ వినిపిస్తుంది. ఎప్పుడూ గుర్తుంటుంది. 'నా సంగీత కోకిలేనమ్మా' అంటుంది. నవ్వుతూ ప్రతీ వాళ్లతో విశాలాక్ష్మి! ఒక ఋతువులో కాదు ప్రతి నిత్యం నాచెవిలో పాడుతూనే వుంటుందే నా కోకిల" అంటుంది అందరితో విశాలాక్ష్మి.

విశాలక్ష్మి అలా మాట్లాడుతుంటే కంట తడి పెట్టుకుంటారు. చుట్టూ వున్నవాళ్లు ముఖ్యంగా నిర్మలా రామచంద్రా 'అనేక రోగాలతో ఒత్తిళ్లతో ఉరుకులు పరుగులు వేగాన్ని తట్టుకోలేక అస్వస్థతతో, అనేక ఇతర కారణాల వల్ల ప్రాణాలు పోతూ వుంటే, ఇలా బలవంతంగా ప్రాణాలు తీసుకోవడం న్యాయమా చెప్పండి పిల్లలూ! ఆవేశంలో మీరు చేసే పనికి మీ పెద్దలు జీవితాంతం ఎంత బాధపడతారో ఊహించుకుంటే మీరు అలా ప్రవర్తించరు! ఆలోచించిండి" అంటూ సంగీత చదువుకున్న కళాశాల ప్రిన్సిపాల్ రాధారాణి సమయం దొరికినప్పుడల్లా చెబుతూ వుంది. 'జీవితం జీవించడానికి! మధ్యలోనే తుంచేయకండి" అంటూరామె. ప్రతీ విద్యార్ధినీతో సమయం చిక్కినప్పుడల్లా ●



## చంద్రచూడుడి ప్రేమ

'తేరే మేరే సప్నే', 'మాచిస్' చిత్రాలలో హీరోగా నటించిన చంద్రచూడ్ సింగ్‌కు అమ్మాయిల ఫాలోయింగ్ బాగానే వుంది. ఇతగాడు ప్రేమించిన అమ్మాయి మాంచి జ్యోతిష్కురాలట. ఓసారి ఆమె తన ఇంటికి వచ్చినవుడు తన చేతులు చూపి జోస్యం చెప్పమని అడిగాడట. ఆమె చెప్పుంటే "ఇప్పుడు నా చేతులు చూస్తున్న అమ్మాయే నన్ను పెళ్ళి చేసుకుంటుందా" అనగానే ఆమె సిగ్గుతో పరుగెత్తిందట. గడుసువాడే.